భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి

- ఆలయాల్లో భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు
- వైష్ణవ ఆలయాల్లో ఉత్తరద్వార దర్శనాలు

జిల్లావ్యాప్తంగా వైకుంఠ ఏకాదశి వేడుకలను ప్రజలు శని వారం భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. వైష్ణవ ఆలయాలకు తెల్లవారుజాము నుంచే భక్తులు పోటెత్తారు. భక్తులు ఉత్తర ద్వారం ద్వారా స్వామివార్లను దర్శనం చేసుకున్నారు. అర్చకుల ఆధ్వర్యంలో ఆలయాల్లో ప్రత్యేక పూజలు కొనసాగాయి. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

– నమస్తే తెలంగాణ యంత్రాంగం, డిసెంబర్ 23

నగరంలోని జెండా బాలాజీ ఆలయంలో క్యూలైన్‌లో భక్తులు

భీమ్‌గల్‌లో లక్ష్మీనరసింహస్వామి ఉత్సవ మూర్తులు..

శ్రీఅపురూప వేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తుల సందడి

ఉత్తర తిరుపతి క్షేత్రంలో పూజల్లో పాల్గొన్న బాజిరెడ్డి గోవర్ధన్ దంపతులు

7వ బెటాలియన్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న అర్చకులు

బోధన్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులు..

శానిటరీ షాపులో భారీ అగ్నిప్రమాదం

- ఏడు ఫైరింజన్లతో మంటలు అదుపులోకి..
- ముగ్గురు అగ్నిమాపక సిబ్బందికి గాయాలు

దగ్ధమవుతున్న షాపు, మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది

నిజామాబాద్ క్రైం, డిసెంబర్ 23 : జిల్లాకేంద్రంలోని దేవీరోడ్ పరిధిలోని గోదాం రోడ్డులో ఉన్న ఓ శానిటరీ షాపులో శుక్రవారం అర్ధరాత్రి అనంతరం భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకున్నది. ఎప్పటిలాగే యజమాని షాపును రాత్రి మూసివేసి ఇంటికి వెళ్లాడు. అర్ధరాత్రి 12.30 గంటల సమయంలో షాపులో నుంచి మంటలు చెలరేగాయి. గమనించిన స్థానికులు అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. రెండు అంతస్తుల భవనం మొత్తం మంటలు చెలరేగగా.. అగ్నిమాపకశాఖ సిబ్బంది మొత్తం నాలుగు గంటలపాటు శ్రమించి ఏడు ఫైరింజన్లతో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. షాపులోకి వెళ్లేందుకు అవకాశం లేకపోవడంతో నిచ్చెనల సహాయంతో ఫైర్‌సిబ్బంది మంటలను ఆర్పారు. షాపులో ఉన్న యాసిడ్ బాటిళ్లు, ఇతర డబ్బాలు పగిలి మంటలు వ్యాపించడంతో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నర్సింగ్, ఫైర్‌మన్ ఆశిష్ కుమార్‌కు తీవ్రగాయాలు, లీడింగ్ ఫైర్‌మన్ తిరుపతికి స్వల్ప గాయాలయ్యాయి. ఘటనా స్థలాన్ని డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మురళీ మనోహర్‌రెడ్డి, అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ భానుప్రతాప్, వన్ టౌన్ ఎస్‌హెచ్‌వో విజయ్‌బాబు పరిశీలించారు. షార్ట్ సర్క్యూట్‌తోనే ప్రమాదం సంభవించినట్లు నిర్ధారించారు. సుమారు రూ. 30 లక్షల ఆస్తినష్టం వాటిల్లినట్లు అధికారులు అంచనా వేశారు. షాపు యజమాని ఫిర్యాదు చేయలేదని ఫైర్ అధికారులు,పోలీసులు తెలిపారు.

ఘనంగా గీతాజయంతి

నిజామాబాద్ కల్చరల్, డిసెంబర్ 23 : నగరంలోని రైల్వేస్టేషన్‌రోడ్‌లో ఉన్న గీతాభవనంలో అఖిల భారతీయ భగవద్గీత కేంద్ర ప్రచార మండలి అధ్వర్యంలో గీతా జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మండలి అధ్యక్షుడు ఎంఎస్ నర్సింహాచారి, ప్రధానకార్యదర్శి మేడిచర్ల ప్రభాకర్‌రావు, వేదపండితులు చంద్రశేఖరశాస్త్రి, నరేందర్‌రావు షిండే, షేర్ల దయానంద్ గీతా జయంతి ప్రాశస్త్యాన్ని వివరించారు. కృష్ణుని విగ్రహానికి పూజలు చేశారు. సీతార్ విద్వాంసురాలు కీర్తిరాణి సంకీర్తన కచేరి, మనోజ్ఞ, యుక్త, రిష్విత, అర్తల కూచిపూడి నృత్యం ఆకట్టుకున్నది.

ఘనంగా 97వ బలిదాన్ దివస్

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

నిజామాబాద్ కల్చరల్, డిసెంబర్ 23: నగరంలోని గుర్రాబాది రోడ్డులో ఆర్యసమాజం – ఇందూరు ఆధ్వర్యంలో స్వామి శ్రద్ధానందుని 97వ బలిదాన్ దివస్‌ను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ హాజరై మాట్లాడారు. మహర్షి దయానందుని ప్రియశిష్యుడు, దేశభక్తుడు, ఆర్యసమాజ పోషకుడు స్వామి శ్రద్ధానంద నేటి యువతకు స్ఫూర్తి ప్రదాత అన్నారు. గాంధీని మొదటగా మహాత్మా అని సంభోదించిన వ్యక్తి స్వామి శ్రద్ధానంద అని తెలిపారు. అంత కుముందు యజ్ఞం నిర్వహించారు.

మాజీ ప్రధాని పీవీకి ఘననివాళి

ఖలీల్‌వాడి/ నిజామాబాద్ కల్చరల్, డిసెంబర్ 23 : దేశ మాజీ ప్రధాని, బహుభాషా కోవిదుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి పీవీ నర్సింహారావు 19వ వర్ధంతిని శనివారం నిర్వహించారు. తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కిరణ్ దేశ్‌ముఖ్ ఆధ్వర్యంలో నగరంలోని బోర్గాం(పీ) చౌరస్తాలో ఉన్న పీవీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీవీకి భారతరత్న ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం కోశాధికారి పుల్కల్ రమేశ్, సంఘ సభ్యులు లక్ష్మీనారాయణ భరద్వాజ్, రాజ్‌కాంత్, వైరాగర్ లక్ష్మణ్, అరుణ్‌కుమార్, మోషంపూర్ లక్ష్మీకాంత్‌రావు, గణపతిరావు తదితరులు పాల్గొన్నారు.

పీవీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బ్రాహ్మణ సంక్షేమ సంఘం ప్రతినిధులు

బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడి ఎన్నిక

వేల్పూర్, డిసెంబర్ 23:జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడిగా వేల్పూర్‌కు చెందిన మొండి అశోక్ శనివారం ఎన్నికయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు కె.నాగరాజు, జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఆదేశాల మేరకు మండల కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు కె.నాగరాజు నియామక పత్రాన్ని అశోక్‌కు అందించారు.

నేటి నుంచి మల్లన్న ఉత్సవాలు

కమ్మర్‌పల్లి, డిసెంబర్ 23: మండలంలోని బషీరాబాద్ గ్రామ శివారులోని దూలగుట్టపై నిలిచిన మల్లన్నస్వామి ఉత్సవాలు ఆదివారం ప్రారంభమవుతాయని ఆలమ కమిటీ అధ్యక్షుడు పెద్ద ముత్తెన్న, కార్యదర్శి రాజు శనివారం ఒక ప్రతెలిపారు. 11 రోజుల పాటు ఈ ఉత్సవాలు కొనసాగుతాయని పేర్కొన్నారు.

క్రిస్మస్ కానుకల పంపిణీ


క్రిస్మస్ కానుకలను అందజేస్తున్న జడ్పీ చైర్మన్ దాదాన్న గారి విఠల్‌రావు

ఆర్మూర్‌టౌన్, డిసెంబర్23: పట్టణంలోని సియోను సహవాసం చర్చిలో శనివారం క్రిస్మస్ కానుకలను జడ్పీ చైర్మన్ దాదాన్నగారి విఠల్‌రావు, ఆర్డీవో వినోద్ కుమార్ అందజేశారు. కార్యక్రమంలో పాస్టర్లు, క్రైస్తవులు పాల్గొన్నారు.

ఉద్యోగులు సమయపాలన పాటించాలి

నవీపేట, డిసెంబర్ 23: మండల పరిషత్ కార్యాలయాన్ని శనివారం జడ్పీ చైర్మన్ జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు తనిఖీ చేశారు. కార్యాలయంలో ఉద్యోగుల హాజరు పట్టికను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు సమయపాలన పాటించాలని సూచించారు. యాసింగ్ సీజన్‌లో రైతులు వేసుకుంటున్న పంటలకు అలీసాగర్ నీటిని పొదుపుగా వాడుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సంగెం శ్రీనివాస్, ఎంపీడీవో సయ్యద్ సాజీద్ అలీ, తుంగినీ సర్పంచ్ విజయ రవీందర్‌రావు, తదితరులు ఉన్నారు.

'అయోధ్య' అక్షింతల ఊరేగింపు

నిజామాబా కల్చరల్/ఆర్మూర్‌టౌన్, డిసెంబర్ 23 : అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను నగరంలో భక్తులు శనివారం శోభాయాత్ర నిర్వహించారు. బ్రహ్మపురి చక్రంగుడిలో వేదపండితులు అక్షింతల కలశానికి పూజలు చేసిన అనంతరం శోభాయాత్ర నిర్వహించారు. బడారాంమందిర్, గాజుల్‌పేట్, బోయిగల్లి, పెద్దబజార్ మీదుగా గోల్ హనుమాన్ వరకు శోభాయాత్ర నిర్వహించారు. ఆలయంలో పూజల అనంతరం హైదరాబాద్‌కు అక్షింతలను తరలించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆర్మూర్ మండలంలోని మగ్గిడిలో కలశాన్ని ఊరేగించారు.

ఒకరిపై కత్తితో దాడి

సిరికొండ, డిసెంబర్ 23 : మండలంలోని చిన్నవాల్గోట్‌లో పిట్ల రాములు అనే వ్యక్తిపై గుర్తుతెలియని వ్యక్తి శుక్రవారం రాత్రి కత్తితో దాడిచేశాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలంలోని పోసానిపేట్‌కు చెందిన పిట్ల రాములు చిన్నవాల్గోట్‌కు వచ్చి బర్రెలు మేపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. ప్రస్తుతం బర్రెలను మేపడం మాని, కూలీ పనికి వెళ్తున్నాడు. పిట్ల రాములు శుక్రవారం రాత్రి సిరికొండకు వచ్చి చిన్నవాల్గోట్‌కు వెళ్తుండగా గుర్తుతెలియని వ్యక్తి గొంతుకోసి పరారైనట్లు తెలిపారు. స్థానికులు ఆయనను జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సైదా తెలిపారు.

న్యూట్రిషన్ కిట్ల అందజేత

మోస్రా (చందూర్), డిసెంబర్ 23 : మోస్రా మండల కేంద్రంలో గర్భిణులకు వైద్యుడు విజయ కుమార్ శనివారం న్యూట్రిషన్ కిట్లను అందజేశారు. పీహెచ్‌సీ పరిధిలోని 63 మంది గర్భిణులకు కిట్లను అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు, ఆశకార్యకర్తలు, గర్భిణులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బీచ్ వాలీబాల్ పోటీలకు కలిగోట్ క్రీడాకారిణులు

జక్రాన్‌పల్లి, డిసెంబర్ 23 : మండలంలోని కలిగోట్‌కు చెందిన ఎన్.పూజ అండర్–17, పి.ప్రవళిక అండర్–14 రాష్ట్రస్థాయి బీచ్ వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు పురుషోత్తమాచారి తెలిపారు. ఈనెల 23 నుంచి 25వ తేదీ వరకు వరంగల్ జిల్లా తొర్రూర్‌లో నిర్వహించే పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. విద్యార్థినులకు సర్పంచ్ చేతనా విజయ్‌రెడ్డి, ఉపసర్పంచ్ నాయిక రాజు, ఎంపీటీసీ జయా గిరిధర్‌గౌడ్, ఎస్ఎంసీ చైర్మన్ సత్యనారాయణ, వీడీసీసభ్యులు, పీఈటీ యాదగిరి, ఉపాధ్యాయులు శనివారం అభినందించారు.

నేడు నెట్‌బాల్ క్రీడాకారుల ఎంపిక

నిజామాబాద్ స్పోర్ట్స్, డిసెంబర్ 23: జిల్లా నెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్ బాలబాలికల జిల్లాస్థాయి ఎంపిక పోటీలను నేడు (ఆదివారం) నిర్వహించనున్నట్లు అసోసియేషన్ కార్యదర్శి రమేశ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని వినాయక్‌నగర్ అభ్యాస స్కూల్‌లో పోటీలు ఉంటాయని, వివరాలకు 9440007004 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.

పాఠశాల అభివృద్ధికి విరాళం అందజేత

జక్రాన్‌పల్లి, డిసెంబర్ 23 : మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ఎస్సీ మాదిగ సంఘ సభ్యులు రూ.25 వేల విరాళం అందజేశారు. పాఠశాల అభివృద్ధి కమిటీకి డబ్బులను శనివారం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జక్కం చంద్రకళా బాలకిషన్, ఎంపీటీసీ రూపాల గంగారెడ్డి, పైపుల రాజారెడ్డి, వీడీసీ సభ్యులు, ఎస్సీ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Nizamabad Branch-I, Dist.Nizamabad** agreed to accord Loan to **Swarna Rama Krishna S/o S.Veeraiah,** Aged 53 Yrs, Occ:Business, R/o H.No.1-15-9/2, Pipri Gaini, Armoor town & mandal, Nizamabad (Dist) (Borrower / Property holder) mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatso ever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE OF THE PROPERTY

All that the Existing C.T.Roofed House with Open Place bearing G.P.No.3-12 admeasuring total area 550.0 Sq.Yds equal to 459.85 Sq. Mtrs out of which C.T.Roofed Plinth area 180.00 Sq.fts, situated at Dharmaram (V) Village, H/o Bardipur Shivar, Dichpally mandal, Nizamabad District, within the limits of Gram Panchayat Dharmaram (B) Village under the jurisdiction of Regn. Sub Dist Nizamabad Rural, Regn.Dist Nizamabad [Subject matter of the Regd.Gift (Settlement) Deed Document No. 2630/2007, Dtd.05.03.2007 SRO Nizamabad Rural]. **Bounded by** (Within one boundary as per Regd.document): **North::** House of Gorentla Punna Rao and Ravula Mohan **South ::** House of Ravula Koteswar Rao **East ::** G.P.Road **West ::** G.P.Road

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad.Cell:98480 94409

క్రీడాదుస్తుల వితరణ

మోర్తాడ్, డిసెంబర్ 23: 69వ రాష్ట్రస్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొనేందుకు ఎంపికైన ఉమ్మడిజిల్లా సీనియర్ పురుషుల జట్టుకు సహకార సంఘం చైర్మన్ కల్లెం అశోక్ క్రీడాదుస్తులను అందజేశారు. తిమ్మాపూర్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన బాల్‌బ్యాడ్మింటన్ శిక్షణ శిబిరం ముగింపు సమావేశం నిర్వహించారు.

అభివృద్ధి పనుల పరిశీలన

నందిపేట్, డిసెంబర్23: మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు పంచాయతీరాజ్ డీఈ రాజయ్య, ఏఈ బాలాజీ శనివారం పరిశీలించారు. మండల కేంద్రంతోపాటు తల్వేద వద్ద నాశేశ్వర్–డొంకేశ్వర్ రోడ్డును పరిశీలించారు. పనులు త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు.

జాతీయ స్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఎంపిక

కమ్మర్‌పల్లి, డిసెంబర్ 23: జాతీయ 50వ రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన–2023కు చౌట్‌పల్లి జడ్పీ హైస్కూల్ ఎంపికైంది. గైడ్ టీచర్ పాల్దె రాజు పర్యవేక్షణలో విద్యార్థులు జి.రోహిత్, సీహెచ్.శివ కుమార్ ఆటోమేటిక్ టాయిలెట్ క్లీనర్ పరికరాన్ని రూపొందించడంతో ఈ పాఠశాల జాతీయ స్థాయి సైన్స్ ఫేర్‌కు ఎంపికైంది. ఈ పరికరాన్ని పాఠశాలలు, పబ్లిక్ స్థలాలు, రైల్వే స్టేషన్లలో ఉపయోగించవచ్చని ఎంఈవో, హెచ్ఎం ఎన్.ఆంధ్రయ్య తెలిపారు. మహారాష్ట్రలోని పెణెలో ఈనెల 26 నుంచి 31 వరకు నిర్వహించనున్న జాతీయ స్థాయి సైన్స్ ఫేర్‌లో ఈ విద్యార్థులు వారి గైడ్ టీచర్‌తో కలిసి పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులు, గైడ్ టీచర్‌ను ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థులు, గైడ్ టీచర్‌ను అభినందిస్తున్న ఎంఈవో ఆంధ్రయ్య, ఉపాధ్యాయులు

సైబర్ నేరగాళ్ల వలలో ఇంజినీర్..

శక్కర్‌నగర్, డిసెంబర్ 23: నిత్యం ఏదో ఒక ప్రాంతంలో సైబర్ నేరగాళ్ల వలకు ఎవరో ఒకరు బలవుతూనే ఉన్నారు. బోధన్ ప్రాంతంలోని రెంజల్ బేస్‌కు చెందిన రవూఫ్ అనే ఇంజినీర్ సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయాడు. పోలీసుల కథనం మేరకు.. సైబర్ నేరగాళ్లు రవూఫ్‌కు వారం క్రితం వాట్సాప్ ద్వారా ఫోన్ చేశారు. ప్రత్యేక ఆఫర్ ఉందని చెప్పి ఆన్‌లైన్‌లో రూ. 2వేలు తీసుకుని ఆయన అకౌంట్‌కు రూ.2,800 బదలాయించారు. మరో మారు రూ.5వేలు తీసుకుని రూ. 7వేలు తిరిగి చెల్లించారు. ఇదే క్రమంలో బాధితుడి నుంచి రూ. 2.5 లక్షలు తీసుకున్న సైబర్ నేరగాళ్లు స్పందించకుండా పోయారు. బాధితుడు శనివారం బోధన్ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సీఐ బి.వీరయ్య కేసు నమోదు చేసి సదరు వ్యక్తి అకౌంట్‌ను బ్లాక్ చేయించారు. దీంతో ఖాతాలో ఉన్న రూ.65వేలు మిగిలాయి. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

చెరువులో పడి ఒకరి మృతి

ఎడపల్లి, డిసెంబర్ 23: జంలం గ్రామంలో శనివారం ప్రమాదవశాత్తు చెరువులో పడి ఒకరు మృతి చెందారు. పోలీసుల కథనం మేరకు.. మండల కేంద్రానికి చెందిన కొండల్‌వాడి అశోక్ (45) జంలం గ్రామానికి పని నిమిత్తం వెళ్లాడు. అనంతరం కల్లు సేవించి,కాలకృత్యాలు తీర్చుకునేందుకు వెళ్లి చెరువులో ప్రమాదవశాత్తు పడి మృతి చెందాడు. మృతుడి భార్య రాజమణి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు.

మొరం తరలిస్తున్న వాహనాల సీజ్

బోధన్ రూరల్, డిసెంబర్ 23: మండలంలోని ఊట్‌పల్లి శివారులో అక్రమంగా మొరం తవ్వి తరలిస్తున్న వాహనాలను శనివారం అధికారులు సీజ్ చేశారు. మొరం తవ్వకాలు చేపడుతున్నట్లు అందిన సమాచారం మేరకు ఊట్‌పల్లి శివారులో బోధన్ తహసీల్దార్ కె.గంగాధర్, రూరల్ ఎస్సై నాగనాథ్‌తోపాటు ఏఎస్సై రవీందర్ గుప్తా తదితరులు సంఘటనా స్థలానికి వెళ్లి తనిఖీలు నిర్వహించారు. అనుమతులు లేకుండా జేసీబీతో మొరం తవ్వుతున్నట్లు గుర్తించారు. జేసీబీ, టిప్పర్‌ను సీజ్‌చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

తవ్వకాలు మరో చోట ప్రారంభం..

అక్రమంగా మొరం తవ్వకాలను గుర్తించి వాహనాలు సీజ్ చేయగా, సదరు మొరం తవ్వకం దారులు మరో ప్రాంతాన్ని ఎంచుకున్నారు. అటు ఆపివేయగానే ఓ వాగు ఒడ్డున మొరం తవ్వకాలు ప్రారంభించారు. ముఖ్యంగా గుట్టల ప్రాంతాల్లో తవ్వకాలు సాగుతున్నాయి. ఆదివారం, సెలవు రోజుల్లో మొరం అక్రమ తవ్వకాలు ఎక్కువగా చేపడుతున్నారు.

నిర్మల్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో ఈనెల 21 నుంచి 23 వరకు నిర్వహించిన 67వ స్కూల్ గేమ్స్ రాష్ట్ర సాఫ్ట్‌బాల్ పోటీల్లో జిల్లా బాలికల జట్టు ప్రథమస్థానం, బాలుర జట్టు ద్వితీయ స్థానం సాధించినట్లు ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి సంగీతావు శనివారం తెలిపారు. – నిజామాబాద్ స్పోర్ట్స్, డిసెంబర్ 23

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Nizamabad Branch-I, Dist.Nizamabad** agreed to accord Loan to **Annaram Sayanna @ Dammai Chinna Ganga Sayanna S/o Chinna Gangaram @ Annaram Gangaram**, Aged 53 Yrs, Occ:Business, R/o H.No.1-15-9/2, Pipri Gaini, Armoor town & mandal, Nizamabad (Dist) (Borrower / Property holder) mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE OF THE PROPERTY

All that the RCC Roofed Residential house No.1-15-6/2 (Assessment No.1126000468) admeasuring total site area of Plot 2157.75 Sq.fts equal to 239.75 Sq.Yds or say 200.45 Sq.Mtrs situated at Pipri Gaini, Armoor town and mandal, Nizamabad District within the limits of Municipality, Armoor under the jurisdiction of Regn.Sub Dist Armoor and Regn.Dist Nizamabad [Subject matter of the Regd.Gift (Settlement) Deed Document No. 3887/2006, Dtd.04.12.2006 SRO Armoor]. **Bounded by (Within one boundary as per Regd.document) North** :: House of Bandi Gangaram **South ::** House of Kummari Pedda Gangaram **East ::** House No.1-15-6/1 of Burla Ganga Sayanna **West ::** 12'-0" wide Lane

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad.Cell:98480 94409

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Nizamabad Branch-I, Dist.Nizamabad** agreed to accord Loan to **Sunkati Praveen S/o Sunkati Gangaram,** Aged 44 Yrs, Occ: Business, R/o H.No.9-6-163 (Old), 9-8-53 (New), Quilla Road, Nizamabad (Borrower / Property holder) mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE OF THE PROPERTY

All that the Open Plot Nos.29/A in all measuring 282.22 Sq.Yds being part of and comprised in Sy Nos.127, 128, 133 and 134/e of Kanteshwar Shivar, Mandal and District, Nizamabad within the limits of Municipal Corporation, Nizamabad under the Jurisdiction of Regn.Sub Dist Nizamabad and Regn.Dist Nizamabad [Subject matter of the Regd.Sale Deed Document No. 1154/2010, Dtd.09.02.2010 SRO Nizamabad]. **Bounded by North ::** Plot No.42 & 42/A **South ::** 25'-0" wide road **East ::** Plot No.29 **West ::** NALA

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad.Cell:98480 94409

కేంద్రప్రభుత్వ పథకాలపై అవగాహన

రెంజల్, డిసెంబర్23: తాడ్ బిలోలి గ్రామంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా సర్పంచ్ వెల్మల సునీతా నర్సయ్య అధ్యక్షతన శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంపీడీవో శంకర్ మాట్లాడుతూ అర్హులైన వారు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్ర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

క్రీడాకారులకు అభినందనలు

మాక్లూర్, డిసెంబర్ 23: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీల్లో గుత్ప ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులు బహుమతులు సాధించినట్లు పీఈటీ సునీల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రంగారెడ్డి జిల్లాలో ఈనెల 20 నుంచి 22 వరకు నిర్వహించిన టోర్నమెంట్‌లో జిల్లాకు బాలికల విభాగంలో సిల్వర్ మెడల్ వచ్చినట్లు తెలిపారు. విద్యార్థులను హెచ్ఎం దృపతికుమార్, ఎస్ఎంసీ చైర్మన్ రమేశ్, సర్పంచ్ గంట చిన్నయ్య, ఉపాధ్యాయులు అభినందించారు.

సద్వినియోగం చేసుకోవాలి

శక్కర్‌నగర్, డిసెంబర్ 23: పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని బీసీ కులవృత్తుల వారు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతన్కర్ లక్ష్మీనారాయణ, బీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు యామాద్రి భాస్కర్ సూచించారు. శనివారం బోధన్ పట్టణంలోని విశ్వకర్మ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. 18 రకాల బీసీ కులవృత్తులు చేసుకునే వారికి పీఎం విశ్వకర్మ యోజన పథకం ఎంతగానో తోడ్పడుతుందని వారు సూచించారు.

WHOM SO EVER IT MAY CONCERN

On behalf of my client Kurme Sailu S/o. Kurme Devaiah, aged 42 years, Occ:Agril, R/o. H.No.1-42, Ambam (Y), Village of Yedapalli Revenue mandal of Dist. Nizamabad do hereby issued this public notice as under. The Cheque No.000009 dated: 14-12-2023 for an amount of Rs. 10,00,000/- (Rs. Ten Lakhs only) drawn on the HDFC Bank, Nizamabad branch, was issued by Sura Narsaiah S/o. Chinna Narsaiah, H.No. 4-29/A, Dharamaram Village of Navipet Revenue Mandal Nizamabad Dist. in lieu of discharge of your financial liabilities to my client as you notice taken hand loan to purchase a property and issued this cheque for Rs.10,00,000/- Rs. Ten lakhs only in my clients favour and now threatening my client with malafide intention you are liable for criminal and civil proceedings thereof.

This is for kind information to public.

Date: 23-12-2023

Sd/- MOHD.MAHEMOOD Advocate
Rakasipet, Bodhan, Nizamabad,
Cell: No 95420 91521

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Nizamabad Branch-I, Dist.Nizamabad** agreed to accord Loan to Borrower: **Chikati Gangadhar S/o Bhoomanna,** Age 44 Yrs, Occ:Business, R/o H.No.1-105/19/A, Gangasamundar (V) Nandipet (M), Nizamabad (Dist) mortgage of the schedule referred property of **Cheekati Gangu @ Chikati Gangu.** The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.. Hence this notice.

SCHEDULE OF THE PROPERTY

All that the Open Plot No.126 lies in Sy No.367 of Nandipet Village Shivar admeasuring 220.00 Sq.Yds equivalent to 183.94 Sq.Mtrs situated at Nandipet Village, Nandipet mandal, Nizamabad district, within the limits of Gram Panchayat Nandipet under the jurisdiction of Regn.Sub Dist Nizamabad Rural and Regn.Dist Nizamabad [Subject matter of the Regd.Sale Deed Doct No.4394/2010 Dt.04.08.2010, SRO Nizamabad Rural]. **Bounded by** (Within one boundary): **North :** Nandipet to Armoor Road **South :** 30'-0" wide road, **East :** Plot of Macharla Mallubai **West :** Plot No.127

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad.Cell:98480 94409

జాతీయస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక


జాతీయస్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొనేందుకు ఛత్త